https://teluguislam.net



# ఉపవాసం విషయంలో కొన్ని రాయితీలు

**69వ అంశం:** ప్రయాణావస్థలో ఉన్నప్పుడు ఉపవాసం పాటించవచ్చు లేదా మానుకోవచ్చు

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: إِنَّ حَمْزَةَ بْنَ عَمْرٍو الأَسْلَمِيَّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ لِلنَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ أَأَصُومُ فِي السَّفَرِ؟ وَكَانَ كَثِيرَ الصِّيَامِ فَقَالَ: (إِنْ شِئْتَ فَصُمْ وَإِنْ شِئْتَ فَأَفْطِرْ) متفق عليه[1]

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : హమ్జా బిన్ అమ్ర్ అస్లమీ (రజి) చాలా ఎక్కువగా ఉపవాసాలు పాటిస్తూ ఉండేవారు. ఆయనొకసారి దైవప్రవక్త (సల్లం)ను "ప్రయాణావస్థలో నేను ఉపవాసం ఉండవచ్చా?" అని అడిగారు. అందుకాయన "ఇష్టమయితే ఉండు లేదంటే మానుకో" అని చెప్పారు. *(బుఖారీ-ముస్లిం)*[1]

عَنْ أَبِي سَعِيدٍ الْخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: غَزَوْنَا مَعَ رَسُولِ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ لِسِتَّ عَشْرَةَ مَضَتْ مِنْ رَمَضَانَ فَمِنَّا مَنْ صَامَ وَمِنَّا مَنْ أَفْطَرَ فَلَمْ يَعِبِ الصَّائِمُ عَلَى الْمُفْطِرِ وَلَا الْمُفْطِرُ عَلَى الصَّائِمِ. رواه مسلم[2]

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం : ఓ సంవత్సరం రమజాన్ మాసంలోని పదహారవ ఉపవాసం నాడు మేము దైవప్రవక్త (సల్లం) వెంట యుద్ధానికి బయలుదేరాం. ఆ సమయంలో మాలో కొందరు ఉపవాసం పాటించారు. మరికొందరు ఉపవాసం మానుకున్నారు. అయితే ఉపవాసమున్న వారు ఉపవాసం లేనివారి పట్ల గాని లేదా ఉపవాసం లేనివారు ఉపవాసమున్న వారి పట్ల గాని ఎలాంటి అభ్యంతరం తెలుపలేదు. (ముస్లిం)[2]

**70వ అంశం:** బహిష్టు, పురిటి రక్తస్రావానికి లోనైఉన్న స్త్రీలు ఆయా కాలాల్లో ఉపవాసం పాటించరాదు, వేరే దినాల్లో వాటిని ఖజా (పూర్తి) చేసుకోవాలి

**71వ అంశం :** బాలింతలు, గర్భిణీ స్త్రీలు ఉపవాసం పాటించకపోయినా ఫర్వాలేదు, వారు ఆ ఉపవాసాలను వేరే దినాల్లో పూర్తి చేసుకుంటే చాలు

عَنْ أَبِي سَعِيدٍ الْخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (أَلَيْسَ إِذَا حَاضَتْ لَمْ تُصَلِّ وَلَمْ تَصُمْ. فَذَلِكَ مِنْ نُقْصَانِ دِينِهَا) رواه البخاري[1]

---

1) *అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 684వ హదీసు*

2) *అల్బానీ గారి సహీహ్ ముస్లిం - సంక్షిప్తం - 599వ హదీసు*

https://teluguislam.net



హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు : స్త్రీ బహిష్టు కాలంలో నమాజు చేయదు. ఉపవాసం కూడా పాటించదు. స్త్రీ ధర్మాచరణా లోపం అంటే అదే. (బుఖారీ)[1]

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ الْكَعْبِيِّ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: (إِنَّ اللهَ وَضَعَ عَنِ الْمُسَافِرِ الصَّوْمَ وَشَطْرَ الصَّلَاةِ وَعَنِ الْحُبْلَى وَالْمُرْضِعِ الصَّوْمَ) رواه احمد وابوداؤد والنسائی والترمذی وابن ماجه[2] (حسن)

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ కాబీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: దేవుడు ప్రయాణీకునికి ఉపవాసం వాయిదా వేసుకునేందుకు, సగం నమాజు చేసుకునేందుకు వీలు కల్పించాడు. గర్భిణీకి, బాలింతరాలికి కూడా ఉపవాసాన్ని వాయిదా వేసుకునే వెసులుబాటును కల్పించాడు.

(అహ్మద్, అబూదావూద్, నసాయి, తిర్మిజీ, ఇబ్నెమాజా-హసన్)[2]

قَالَ أَبُوالزِّنَادِ: أَنَّ السُّنَنَ وَوُجُوْهَ الْحَقِّ لَتَأْتِيْ كَثِيْرًا عَلَى خِلَافِ الرَّأْيِ فَلَا يَجِدُ الْمُسْلِمُوْنَ بُدًّا مِنْ إِتِّبَاعِهَا مِنْ ذٰلِكَ أَنَّ الْحَائِضَ تَقْضِي الصِّيَامَ وَلَا تَقْضِي الصَّلَاةَ . رواه البخاری[3]

అబూజినాద్ ఇలా అంటున్నారు: షరీఅత్ పరమైన, సంప్రదాయబద్ధమైన (మస్నూన్) ఆదేశాలు కొన్ని మన ఆలోచనలకు భిన్నంగా ఉంటాయి. అయినప్పటికీ ముస్లింలు అలాంటి ఆదేశాలను తప్పకుండా ఆచరించవలసి ఉంటుంది. అలాంటి వాటిల్లో ఒకదానికి ఉదాహరణ, బహిష్టు స్త్రీ తప్పిపోయిన ఉపవాసాలను తిరిగి పూర్తి చేసుకుంటుంది. కాని తప్పిపోయిన నమాజులను మాత్రం ఆమె తిరిగి పూర్తి చేసుకోవాల్సిన అవసరం లేదు. (బుఖారీ)[3]

**72వ అంశం:** ప్రయాణావస్థలో లేక యుద్ధ సందర్భాల్లో కలిగే ఇబ్బందుల దృష్ట్యా ఉపవాసం మానుకోవచ్చు. ఒకవేళ ఉపవాసం మొదలు పెట్టి వున్నట్లయితే దాన్ని విరమించుకోనూవచ్చు. దానికిగాను పరిహారం చెల్లించ నవసరం లేదు. కేవలం ఆయా ఉపవాసాలు ఖజా (పూర్తి) చేసుకుంటే చాలు

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ خَرَجَ إِلَى مَكَّةَ فِي رَمَضَانَ، فَصَامَ حَتَّى بَلَغَ الْكَدِيْدَ، أَفْطَرَ، فَأَفْطَرَ النَّاسُ . متفق علیه[1]

1) కితాబుస్సౌమ్
2) అల్బానీ గారి సహీహ్ సుననె తిర్మిజీ మొదటి సంపుటి 575వ హదీసు
3) కితాబుస్సౌమ్

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఓ యేడు రమజాన్ మాసంలో ఉపవాస స్థితిలోనే (యుద్ధం చేసే ఉద్దేశ్యంతో) మక్కా వైపుకు బయలుదేరారు. అయితే కదీద్ ప్రాంతానికి చేరుకున్నాక ఆయన ఉపవాసం విరమించారు. ఆయనతో పాటు ప్రజలు కూడా ఉపవాసం విరమించారు. *(బుఖారీ-ముస్లిం)*[1]

**73వ అంశం :** ముసలితనం, నయమయ్యే సూచనల్లేని వ్యాధి మూలంగా ఉపవాసం ఉండలేకపోతే ఫిద్యా చెల్లించవచ్చు. ఒక ఉపవాసానికి ఫిద్యాగా ఓ నిరుపేదకు రెండు పూటల కడుపునిండా అన్నం పెట్టాలి.

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: رُخِّصَ لِلشَّيْخِ الْكَبِيْرِ أَنْ يُّفْطِرَ وَيُطْعِمَ عَنْ كُلِّ يَوْمٍ مِسْكِيْنًا وَلَا قَضَاءَ عَلَيْهِ . رواه الدارقطني والحاكم[2] (صحيح)

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) కథనం : కురువృద్ధులకు ఉపవాసం విషయంలో రాయితీ ఇవ్వబడింది. వారు ఉపవాసం మానుకోవచ్చు. అయితే అలాంటి వారు ఒకరోజు ఉపవాసానికి బదులు ఓ నిరుపేదకు రెండుపూటల (కడుపు నిండా) అన్నం తినిపించాలి. దాన్ని తిరిగి పూర్తి చేయవలసిన అవసరం లేదు. *(దారెఖుత్నీ, హాకిమ్-సహీహ్)*[2]

**74వ అంశం :** వ్యాధిగ్రస్తులు, ప్రయాణీకులు, వృద్ధులు, ధర్మయోధులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు మొదలగువారు ఉపవాసం విషయంలో తమకు రాయితీ ఇవ్వబడినప్పటికీ ఆసక్తి మేరకు ఉపవాసముండి ఆ తర్వాత దాన్ని పాటించలేకపోతే మధ్యలో ఉపవాసాన్ని విరమించుకోవాలి, అలాంటప్పుడు ఆ ఉపవాసాన్ని వేరే దినాల్లో పూర్తి చేసుకుంటే చాలు. (పరిహారం చెల్లించ నక్కర్లేదు).

عَنْ جَابِرِ بْنِ عَبْدِ اللهِ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فِي سَفَرٍ فَرَأَى زِحَامًا وَرَجُلاً قَدْ ظُلِّلَ عَلَيْهِ فَقَالَ: مَا هٰذَا؟ فَقَالُوْا: صَائِمٌ فَقَالَ: لَيْسَ مِنَ الْبِرِّ الصَّوْمُ فِي السَّفَرِ. متفق عليه[1]

హజ్రత్ జాబిర్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఒకసారి ప్రయాణం చేస్తుండగా (దారిలో ఒకచోట) జనం గుమిగూడి ఉండటం చూశారు. అక్కడ కొంతమంది ఒక వ్యక్తికి నీడ కల్పిస్తున్నారు. అది చూసి ఆయన "ఏమయింది (ఇతనికి)?" అని అడిగారు. అక్కడున్న జనం "ఇతను ఉపవాసం ఉండి ప్రయాణ బడలిక ఓర్చుకోలేక సొమ్మసిల్లి పోయాడని" చెప్పారు. అందుకు దైవప్రవక్త (సల్లం) "ప్రయాణావస్థలో (శక్తి లేనప్పుడు) ఉపవాస ముండటం సత్కార్యం కాదు" అని అన్నారు. *(బుఖారీ-ముస్లిం)*[3]

---

*1) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 680వ హదీసు*
*2) నైలుల్ అవ్తార్ గ్రంథంలోని ఉపవాసాల ప్రకరణం*
*3) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 681వ హదీసు*